### పని భద్రత కల్పించాలి

**జంగారెడ్డిగూడెం:** అసంఘటితరంగ కార్మికులకు పని భద్రతతో కూడిన చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని ఇఫ్టూ జంగారెడ్డిగూడెం డివిజన్ సెక్రెటరీ మంచిలి రాజు కోరారు. నెల్లిమర్ల అమరవీరుల 30వ సంస్మరణ సభ శుక్రవారం మసీద్ సెంటర్‌లో నిర్వహించారు. మద్దిపాటి లక్ష్మయ్య, ముప్పిడి శంకర్, కోత్తురి అబ్బులు, ఉప్పాటి దాసు, ఏలేటి దుర్గయ్య, యంద్రపాటి శ్రీను, కొత్తూరి నల్లవెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలు లేని పట్టణంగా జంగారెడ్డిగూడెం

**మున్సిపల్ ఛైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి**



'మన ఊరు, మన వార్డు'లో మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ లక్ష్మి



డ్వాక్రా మహిళలతో మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ లక్ష్మి

**జంగారెడ్డిగూడెం:** సమస్యలు లేని పట్టణంగా జంగారెడ్డిగూడెంను తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నట్టు మున్సిపల్ ఛైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి తెలిపారు. స్థానిక రెండో సచివాలయం పరిధి 4వ వార్డు ఇంద్ర నగర్ కాలనీ కొత్తపేటలో మన ఊరు మన వార్డు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో లక్ష్మి మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు అండగా నిలిచారని చెప్పారు. ఎన్నికల హామీలు 99 శాతం నెరవేర్చారని, ముఖ్యంగా మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. మన ఊరు, మన వార్డు కార్యక్రమం ద్వారా తన దృష్టికొచ్చిన ప్రతి సమస్యనూ కౌన్సిల్ సభ్యులు, అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తానని ఆమె హామీ ఇచ్చారు. జంగారెడ్డిగూడెం పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషిచేస్తున్నట్టు వివరించారు. సీఎం జగన్ బాటలోనే తాము ముందుకెళుతున్నట్టు చెప్పారు. అనంతరం ప్రజల వద్దకెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెలా సమావేశం నిర్వహణకు స్థలం కావాలని డ్వాక్రా మహిళలు కోరారు. దీనిపై స్పందించిన ఛైర్‌పర్సన్ కమిషనర్‌తో చర్చించి, స్థలం కేటాయింపుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. రోడ్లు, డ్రెయినేజీ, తాగు నీటి సమస్యలను ఛైర్‌పర్సన్ దృష్టికి తీసుకెళ్లగా, ఆమె సానుకూలంగా స్పందించారు. తొలుత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్, డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. కమిషనర్ పి.భవానీప్రసాద్, వైస్ ఛైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, ఏలూరు జిల్లా యూత్ అధ్యక్షుడు పడమటి గిరిబాబు, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అక్బర్, 4వ వార్డ్ ఇన్‌చార్జి చిప్పాడ వెంకన్న, కౌన్సిలర్లు సంకు సురేష్, ఉగ్గం దుర్గప్రసాద్, నెకూరి కిషోర్, ఎల్ వెంకటేశ్వరరావు, అయినాల వెంకటరమణమూర్తి, సీనియర్ నాయకులు పాములపర్తి శ్రీనివాసరావు, బత్తిన చిన్న, కంచర్ల విష్ణు, గెద్దాడ శీను, తల్లాడ సంజయ్, మాచవరపు నాగేంద్ర, కావేటి భర్మ, కె.ప్రకాష్, మద్దిపాటి శ్రీను, వంగపండు శీను తదితరులు పాల్గొన్నారు.

### చరిత్ర సృష్టించనున్న వైఎస్సార్ సీపీ



వందనపు సాయిబాల పద్మ

**జంగారెడ్డిగూడెం:** 2024 ఎన్నికల్లో సీఎం జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభజనం కొనసాగుతుందని, 175కు 175 సీట్లు సాధించి చరిత్ర సృష్టిస్తామని వైఎస్సార్ సీపీ ఏలూరు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు వందనపు సాయిబాల పద్మ అన్నారు. జంగారెడ్డిగూడెంలో ఆమె విలేకర్లతో మాట్లాడారు. దెందులూరులో నిర్వహించే సిద్ధం కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సమర శంఖారావం పూరిస్తారని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పరిపాలిస్తున్న జగనన్నను ప్రజలు ఆత్మీయంగా ఆదరిస్తున్నారని తెలిపారు. మహిళా సాధికారతను సీఎం జగనన్న చేసి చూపించారని, మహిళలకు 50 శాతం అవకాశం ఇచ్చిన ప్రభుత్వం జగనన్నదని చెప్పారు. ప్రతి సంక్షేమం మహిళల పేరున ఇస్తున్న జగన్‌కు మహిళలు ధన్యవాదాలు తెలుపుతున్నారని చెప్పారు. ప్రతి మహిళా, వారి కుటుంబాలు జగనన్న వెంటే ఉంటాయని తెలిపారు. దెందులూరులో సీఎం భారీ బహిరంగ సభకు నాయకుడు, కార్యకర్తలు, మహిళలంతా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

### కార్యసిద్ధి ఆంజనేయ పంచమ వార్షికోత్సవం

**కొయ్యలగూడెం:** పొంగుటూరు పంచాయతీ కన్నాయిగూడెం గ్రామంలోని శ్రీ కార్యసిద్ధి అభయాంజనేయ స్వామి పంచమ వార్షికోత్సవం ఈనెల 10 నుంచి 12వ తేదీ వరకు ప్రారంభిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. 10న విఘ్నేశ్వర పుణ్యాహవచనం, కలసస్థాపన, హనుమద్‌వ్రతాలతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. 11న లక్ష పుష్పార్చన, 12న సువర్చలా సమేత హనుమద్ కల్యాణం, అదేరోజు సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించనున్నట్టు తెలిపారు.



# ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ గొప్ప వరం

**జంగారెడ్డిగూడెం:** ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విద్యా రంగంలో పెనుమార్పులను తీసుకొచ్చిందని ఎంఈఓ-2 జి.రాములు అన్నారు. స్థానిక బాలుర హైస్కూల్‌లో కొయ్యలగూడెం విద్యా డివిజన్‌లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు టెక్నాలజీపై శుక్రవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ విద్యా రంగంలో వస్తోన్న మార్పులు, టెక్నాలజీని విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. హైస్కూల్ హెచ్‌ఎం లోవకుమారి మాట్లాడుతూ విద్యారంగానికి ఐటీ ఒక వరమన్నారు. స్టేట్ అబ్జర్వర్ జి.గంగాధర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో వ్యయంతో అందిస్తున్న ఇంటరేక్టీవ్ ప్యానెల్స్‌ను సమర్థవంతంగా వినియోగించడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందని చెప్పారు. రిసోర్స్ పర్సన్ టి.జగదీష్‌బాబు, షేక్ తడాహికో, ఎస్ రాజశేఖర్, వై.పూర్ణచంద్రరావు, కాటం రాజు, ఎం.రాజారావు, బుక్యా కుమార్, వై.శరత్‌కుమార్‌లు పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయి పోటీలకు చింతలపూడి జట్లు

**చింతలపూడి** : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో చింతలపూడి యువత జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనపరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఏలూరు అల్లూరి సీతారామరాజు స్టేడియంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి పురుషుల కబడ్డీ పోటీల్లో చింతలపూడి కబడ్డీ జట్టు, జిల్లా స్థాయి మహిళా వాలీబాల్ పోటీల్లో చింతలపూడి వాలీబాల్ జట్టు ప్రతిభ కనపరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్టు ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ కోఆర్డినేటర్ పిట్టా వేణు శుక్రవారం తెలిపారు. వీరికి మండల కోఆర్డినేటర్ సీమోను, సయ్యద్ యూసుఫ్, మాజీ నేషనల్ కబడ్డీ ప్లేయర్ అల్లూరి గిరిరాజు కోచింగ్ అందించారు.

### వ్యక్తికి గాయాలు

**జంగారెడ్డిగూడెం:** స్థానిక శ్రీనివాసపురం జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. అనకాపల్లి జిల్లా చుక్కపల్లికి చెందిన ఆశం బాలరాజు (40), భార్య, ఇద్దరు పిల్లలతో గురువారం బతుకుతెరువు కోసం జంగారెడ్డిగూడెం వచ్చాడు. ఇక్కడ అద్దె ఇంటి కోసం వెళుతూ జాతీయ రహదారిని దాటుతుండగా, రాజమండ్రి వైపు వెళుతున్న పాల వ్యాన్ ఢీకొట్టింది. తీవ్ర గాయాలైన బాలరాజును 108 వాహన సిబ్బంది ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం ఏలూరు తరలించారు.

### తహసీల్దార్ నాగమణికి వీడ్కోలు

**కొయ్యలగూడెం:** మూడున్నరేళ్లుగా తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తూ.. అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల మండలానికి బదిలీపై వెళ్తున్న పాశం నాగమణిని కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు శుక్రవారం ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఆమె శుక్రవారం సాయంత్రం కొయ్యలగూడెం నుంచి రిలీవ్ అయ్యారు. విధుల్లో తనకు సహకరించిన సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. జంగారెడ్డిగూడెం రెవెన్యూ డివిజన్ అధ్యక్షుడు అడపా రాంబాబు, డిప్యూటీ తహశీల్దార్ అశోక్ కుమార్, సివిల్ సప్లయిస్ డీటీ శ్రీనివాస్, అర్‌ఐ మణి దివ్య పాల్గొన్నారు.

### ఓటర్ల లిస్టు పారదర్శకంగా ఉండాలి



కొయ్యలగూడెంలో బీఎల్‌ఓలకు దిశా నిర్దేశం చేస్తున్న తహసీల్దార్ నాగమణి

**కొయ్యలగూడెం:** ఓటర్ల లిస్టు అత్యంత పారదర్శకంగా ఉండాలని తహసీల్దార్ పాశం నాగమణి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌ఓలకు ఎన్నికల సరళిపై ఆమె దిశానిర్దేశం చేశారు. ఓటర్ల సర్వే, నూతన ఓటర్లను గుర్తించి, వారికి గుర్తింపు కార్డులు అందజేయడంలో సిబ్బందితో కలిసి కృషి చేశారని వివరించారు. ఇదే స్ఫూర్తితో ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమావళి అమలులో ఒత్తిళ్లకు లొంగకూడదని అన్నారు. డిప్యూటీ తహసీల్దార్ అరుణ్ కుమార్ ఆర్‌ఐ మణి దివ్య, ఏఎస్‌ఓ ప్రసాద్, వీఆర్‌ఓ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## క్లుప్తంగా

### ద్వారకాతిరుమల ఎస్సైగా సతీష్


సతీష్, ఎస్సై

**ద్వారకాతిరుమల:** ద్వారకాతిరుమల ఎస్సైగా జి.సతీష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో సాధారణ బదిలీల్లో భాగంగా కొవ్వూరు రూరల్ ఎస్సై సతీష్ ద్వారకాతిరుమలకు బదిలీపై వచ్చారు. తొలుత ఆయన శ్రీవారి క్షేత్రాన్ని సందర్శించి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని రిజిస్టర్‌లో సంతకం చేసి, ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, పేకాట, కోడి పందేలు వంటి జూదాలపై ఉక్కుపాదం మోపుతానన్నారు.

### టి.నరసాపురం ఎస్సైగా దుర్గామహేశ్వరరావు


దుర్గామహేశ్వరరావు

**టి.నరసాపురం:** టి.నరసాపురం ఎస్సైగా డి.దుర్గామహేశ్వరరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం ఎస్సైగా విధులు నిర్వహిస్తూ ఇక్కడికి బదిలీ అయ్యారు. ఇక్కడ ఎస్సైగా పనిచేస్తున్న బి.సురేంద్రకుమార్ అగిరిపల్లి బదిలీపై వెళ్లారు.

### పంటల నమోదు తప్పనిసరి

**బుట్టాయగూడెం:** పంటసాగు చేసిన ప్రతిరైతు తప్పనిసరిగా ఈక్రాప్ నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి వై.రామకృష్ణ అన్నారు. బుట్టాయగూడెం మండలం బూసరాజుపల్లి సమీపంలో ఈపంట సూపర్‌చెక్ రికార్డ్స్‌ను శుక్రవారం క్షేత్ర పరిశీలన చేశారు. మొక్కజొన్న, వర్జీనియా పొగాకు, నాటు పొగాకు, వైట్ బార్లీ, చెరకు, వంటి పంటలు 9,452 ఎకరాల్లో ఈ క్రాపులో నమోదైందని చెప్పారు. ఈ నెల 15లోపు రైతులు ఈపంట నమోదు, ఈకేవైసీ పూర్తి చేయాలన్నారు. కేఆర్‌పురం ఏడీఏ పీజీ బుజ్జిబాబు, ఏఓ బి.సుమలత, సహాయకురాలు టి.కుసుమ పాల్గొన్నారు.

### పీఆర్‌టీయూ కార్యవర్గం ఎన్నిక

**టి.నరసాపురం:** పీఆర్‌టీయూ మండలం సంఘ గౌరవాధ్యక్షుడిగా ఎస్‌వీకేహెచ్ సత్యనారాయణరాజు, అధ్యక్షుడిగా కొనకళ్ల కృష్ణారావు, ప్రధాన కార్యదర్శిగా పి.అజయ్, మహిళా అధ్యక్ష, కార్యదర్శులుగా జ్యోతి, సుధారాణిలను ఎన్నుకున్నట్టు జిల్లా అధ్యక్షులు పి.ఆంజనేయులు పేర్కొన్నారు. శుక్రవారం ఏపిగుంటలో సమావేశం నిర్వహించామన్నారు.

# మహిళా సాధికారతకు పెద్దపీట

హోంమంత్రి తానేటి వనిత

**ద్వారకాతిరుమల:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నారని, ప్రతి సంక్షేమ పథకం మహిళలకు లబ్ధి చేకూరుస్తోందని హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి తానేటి వనిత అన్నారు. ద్వారకాతిరుమల మార్కెట్ యార్డులో శుక్రవారం ఏర్పాటుచేసిన నాలుగో విడత వైఎస్సార్ ఆసరా సంబరాల కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు నాలుగు విడతల్లో రూ.25,571 కోట్లు వైఎస్సార్ ఆసరా కింద జమ చేసినట్టు చెప్పారు. ఇంత పెద్ద మొత్తం రాష్ట్రంలో మరే సంక్షేమ పథకానికి వినియోగించలేదని తెలిపారు. జగనన్న పథకాలతో రాష్ట్రంలో పేదరికం 12 శాతం నుంచి 6 శాతానికి తగ్గిందన్నారు.

**ఏపీకి అగ్రస్థానం**

మహిళా సాధికారతకు కృషి చేస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉందని మంత్రి వనిత అన్నారు. ప్రతి ఆడపడుచుకూ పుట్టింటి కానుకగా ఇళ్ల స్థలాలను జగనన్న ప్రభుత్వం అందించిందన్నారు. రాష్ట్రంలో 25 లక్షల ఇళ్ల స్థలాలు ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చిన జగనన్న, 32 లక్షల ఇళ్ల స్థలాలు ఉచితంగా పంపిణీ చేశారని వివరించారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు మేనమామలా పిల్లలను చదివించే బాధ్యతను జగనన్న తీసుకుని, విద్యా సంస్కరణలు తీసుకొచ్చారని చెప్పారు.

**మాటకు కట్టుబడి**

ఇచ్చిన మాట ప్రకారం ముందే సంక్షేమ క్యాలెండర్‌ను ప్రకటించి మరీ సంక్షేమం అందజేస్తున్నారని చెప్పారు. జగనన్న చెప్పాడంటే చేస్తాడంతే.. అవునా కాదా.. అంటూ డ్వాక్రా మహిళలను ఆమె ప్రశ్నించగా.. చేస్తాడు.. చేస్తాడంటూ సభా ప్రాంగణమంతా హోరెత్తింది. వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ కాపు నేస్తం, వైఎస్సార్ ఈబీసీ నేస్తం వంటి పథకాలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, ఆర్థికంగా వెనుకబడిన అన్ని కులాల మహిళలకు నేరుగా లబ్ధి చేకూర్చారని వివరించారు. రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని మంత్రి వనిత కోరారు. రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, వైస్ ఎంపీపీ యలమర్తి దుర్గాదేవి, సర్పంచ్‌లు దాకారపు బంగారమ్మ, కుంటం స్వర్ణలత, పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు మల్లెపూడి నాగమణి, పెద్దిరెడ్డి జ్యోతి, చెలికాని బుల్లియ్య, మానుకొండ సుబ్బారావు, చెరుకూరి ప్రసాదరావు, కిలారపు చిన్నారావు, గుర్రాల లక్ష్మణ్, ఆచంట బన్ను, బొక్క శ్రీను, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ బాషా, ఆకుర్తి సత్యన్నారాయణ, జేసీఎస్ కన్వీనర్ భోగరాజు సాయికృష్ణ, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, ఉక్కుర్తి వెంకట్రావు, అచ్యుత ఏసుబాబు, జంగా వెంకట కృష్ణారెడ్డి, దాసరి ఏసురత్నం, బొండాడ వెంకన్నబాబు, బాలం వెంకటేశ్వరరావు, డీఆర్‌డీఏ పీడీ విజయరాజు, మండల ప్రత్యేకాధికారి జి.నెహ్రూబాబు, ఏపీఎం, సీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.


సభలో పాల్గొన్న డ్వాక్రా మహిళలు, వైఎస్సార్ సీపీ శ్రేణులు


ఆసరా సభలో మెగా చెక్కును అందజేస్తున్న హోం శాఖ మంత్రి వనిత

### అండర్‌పాస్ 18 అడుగులు నిర్మించాలి

**చింతలపూడి:** ఎన్‌హెచ్ 365 బిజీ ఖమ్మం - దేవరపల్లి హైవే రోడ్డులో 103.650 వద్ద అండర్‌పాస్ 18 అడుగులు పెంచి నిర్మించాలని రైతులు కోరారు. ఈ మేరకు హైవే అధారిటీ పీడీకి వినతిపత్రం అందించారు. రోడ్డుకు దక్షిణం నుంచి ఉత్తరం వైపుగా సుమారు 1500 ఎకరాలు వ్యవసాయభూమి ఉందన్నారు. పంటను తెచ్చుకోవడానికి వీలు గా గతంలో అండర్‌పాస్ 18 అడుగుల మేర నిర్మించాలని కోరామని, పీయూపీగా మంజూరు చేశార ని, ఎత్తు 8 అడుగులే ఉండటంతో ట్రాక్టర్లలో ధాన్యం, గడ్డి తెచ్చుకోవడం కుదరదని తెలిపారు. అండర్‌పాస్ 15 అడుగుల మేర పెంచాలని కోరారు.

### ఇంటర్న్‌షిప్‌పై అవగాహన

**చింతలపూడి:** చదువుతో పాటు సాంకేతిక అంశాలపైనా అవగాహన పెంచుకోవాలని ఇంటర్న్‌షిప్ కోఆర్డినేటర్ ఎన్‌జేకే నరేంద్రకుమార్ అన్నారు. చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఇంటర్న్‌షిప్‌పై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి 6వ సెమిష్టర్‌లో ఇంటర్న్‌షిప్ 6 నెలలు చేయాల్సుంటుందన్నారు. ఏలూరు ఓటీపీ టెక్నాలజీస్, విజయవాడ డీడీయుజీకేవై సంస్థల నుంచి ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. ఓటీపీ టెక్నాలజీస్, డీడీయూజీకేవై సంస్థల ప్రతినిధులు వారు అందిస్తున్న కోర్సులను వివరించారు. శిక్షణ తరువాత ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు.

# ‘సిద్ధం’ సభను విజయవంతం చేద్దాం

**లింగపాలెం:** దెందులూరులో శనివారం నిర్వహించే సిద్ధం ఎన్నికల సమర శంఖారావం ప్రాంతీయ సదస్సును విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ చింతలపూడి నియోజకవర్గ సమన్వయకర్త కంభం విజయరాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు భోగోలు గ్రామంలో రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు వైస్ చైర్మన్ ఇంటి ఆవరణలో ఏర్పాటుచేసిన పార్టీ లింగపాలెం మండల శ్రేణుల విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నారని, ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు అభివృద్ధికి పెద్ద పీటవేశారని వివరించారు. విద్య, వైద్యంలో పెనుమార్పులు తీసుకొచ్చారన్నారు. సమావేశంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మండలపు సాయిబాబ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కొఠారి మోహన్, మండల ముఖ్యనేత ముసునూరి వెంకటేశ్వరరావు, మండల సచివాలయ కన్వీనర్ అన్నపనేని శాంతారావు, రాష్ట్ర లిడ్‌క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్, వైస్ ఎంపీపీ మట్టా సురేష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ జెడ్పీటీసీ కట్టా సత్యనారాయణ, నాయకులు, తాడేపల్లి శాంతారావు, కె.రమేష్, బీరపీంద్ర, ప్రేమ ప్రభాకర్‌రెడ్డి, రావి కొండయ్య, ఏపూరి సూరిబాబు, ఎనుగంటి సతీష్, ఎనుగంటి రాజేష్, కోటగిరి హరీష్, చెలికాని చిట్టియ్య, కొర్లపూడి ఆనంద్, మేకల రాజు, రఘు, చంటియ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


భోగోలులో సిద్ధం పోస్టర్ విడుదల చేసిన విజయరాజు

**జగన్‌ను మరోసారి సీఎంని చేద్దాం**

**కామవరపుకోట:** సీఎం జగన్‌మోహన్‌రెడ్డి భారీ బహిరంగ సభకు కామవరపుకోట మండలం నుంచి వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ చింతలపూడి నియోజకవర్గ సమన్వయకర్త కంభం విజయరాజు శుక్రవారం పేర్కొన్నారు.

**సిద్ధం సభకు తరలిరండి**

**చింతలపూడి :** దెందులూరులో శనివారం నిర్వహించే సిద్ధం ఎన్నికల సన్నాహక సభకు పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఏఎంసీ చైర్ పర్సన్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షురాలు జగ్గవరపు జానకిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆమె విలేకర్లతో మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హాజరయ్యే సిద్ధం బహిరంగ సభకు చింతలపూడి మండలం నుంచి 35 బస్సులు ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ బస్సులు ఉదయం దెందులూరుకు బయలుదేరతాయన్నారు.

**సీఎం సభకు సన్నద్ధం**

**బుట్టాయగూడెం:** సిద్ధం బహిరంగ సభను విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త తెల్లం రాజ్యలక్ష్మి కోరారు. శుక్రవారం సాయంత్రం ఆమె విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికల శంఖారావంలో భాగంగా పార్టీ కార్యకర్తలను సన్నద్ధం చేశామన్నారు.

### 5 నుంచి శ్రీనివాస కళ్యాణాలు

**జంగారెడ్డిగూడెం:** గోకుల తిరుమల పారిజాత గిరి వేంకటేశ్వర స్వామి దేవస్థానం వారి పర్యవేక్షణలో దేవదాయ శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 5, 6, 7 తేదీల్లో శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవాలు నిర్వహించనున్నట్టు పారిజాత గిరి కార్య నిర్వాహణాధికారి మానికల రాంబాబు తెలిపారు. 5న వేలేరుపాడు గ్రామం భూదేవిపేటలో, 6న కుక్కునూరు పాత రామాలయం వద్ద ఉదయం 10 గంటలకు, 7న కోదండ రామాలయం జీలుగుమిల్లి వద్ద సాయంత్రం ఐదు గంటలకు పారిజాత గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నుంచి ప్రత్యేక ఉత్సవమూర్తులను తీసుకెళ్లి పారిజాత గిరి అర్చకులు శ్రీనివాస కళ్యాణ మహోత్సవాలు ధర్మ ప్రచార కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్నట్టు ఈఓ తెలిపారు.

### గ్రూప్-2 మెటీరియల్ పంపిణీ


ఐటీడీఏ వైటీసీలో గ్రూప్-2 మెటీరియల్ పంపిణీ చేస్తున్న పీఓ సూర్యతేజ

**బుట్టాయగూడెం:** గ్రూప్-2 గిరిజన అభ్యర్థులకు వైటీసీలో ఉచిత శిక్షణ ఇస్తున్నామని ఐటీడీఏ పీఓ ఎం సూర్యతేజ తెలిపారు. శుక్రవారం కేఆర్‌పురం వైటీసీలో గ్రూప్-2కు శిక్షణ పొందుతున్న గిరిజన అభ్యర్థులకు కోర్స్ మెటీరియల్ పంపిణీ చేశారు. జనవరి 27 నుంచి ఫిబ్రవరి 23 వరకు గ్రూప్-2 స్క్రీనింగ్ టెస్ట్ కోసం శిక్షణ ఇస్తున్నట్టు పీఓ తెలిపారు. స్క్రీనింగ్ టెస్ట్‌లో క్వాలిఫై అయిన వారికి మెయిన్స్‌కు శిక్షణ ఇస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీఓ పీవీఎస్ నాయుడు, వెలుగు ఏపీడీ ఎం. నాగేశ్వరరావు, వైటీసీ అధికారి రాజు, ఐటీడీఏ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ‘హిట్ అండ్ రన్’ను రద్దు చేయాలి

**కుక్కునూరు:** ప్రమాదాలకు డ్రైవర్లే కారణమంటూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం అల్లూరి సీతారామరాజు ఆటో డ్రైవర్లు యూనియన్ సమావేశం పోచారపు వెంకటేశ్వర్లు అధ్యక్షతన సుందరయ్య భవనం ప్రజా సంఘాలు కార్యాలయంలో నిర్వహించారు. సాయికిరణ్ మాట్లాడుతూ హిట్ అండ్ రన్ కేసులో పదేళ్ల జైలు శిక్ష, రూ.10 లక్షల జరిమానా విధిస్తామంటూ చేసిన భారతీయ న్యాయ సంహిత 106(1)(2) చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రవాణా రంగ కార్మికులకు రక్షణ కల్పించే విధంగా సమగ్ర సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో ఆటో యూనియన్ కార్యదర్శి ఘంటసాల రమేష్, నిమ్మల శివ, గరటం హరీష్, దార కృష్ణ, సూభాన్, ఉదయ్, రాము, సతీష్, వెంకన్న, సాయి తదితరులు పాల్గొన్నారు.